

# ఆనందం . . . ఎక్కడ?

### ★ అధికారంలోనా?

ప్రపంచమంతటిలోకీ సైనిక నాయకులందరిలో నెపోలియన్ అత్యంత శక్తిమంతుడు. అయితే తన అవసానదశలో విచారంగా అతడిలా అన్నాడు, "నాకోసం ప్రాణాలు ఇవ్వగలిగినవాడు ఒక్కడూ లేడు." అతని అపార కీర్తి, సైన్యాధికారిగా అతని ఘనత ఎందుకూ కొరగానివయ్యాయి.

### ★ ధనంలోనా?

జే గౌల్డు రైలు రవాణా రంగంలో కోటీశ్వరుడయ్యాడు. అయితే తన మరణశయ్యపై తన జీవితమంతటినీ ఇలా సంక్షిప్తపరిచాడు, "ఈ భూమిపై అత్యంత దుఃఖితులలో నేను ప్రథముడినను కుంటున్నాను." మరణశయ్యపై ఉన్నవాడికి ధనం ఎటువంటి ఆనందమూ ఇవ్వలేదు. డబ్బుతో దేన్నైనా కొనవచ్చు - ఒక్క ఆనందాన్ని తప్ప, ఇక్కడైనా, నిత్యత్వంలోనైనా.

### ★ విలాసాలలోనా?

ప్రఖ్యాత ఇంగ్లీషు కవి లార్డ్ బైరన్ సుఖాల కోసమే జీవించాడు. అయితే తన ఆఖరురోజులు దోషం, వ్యాధి, దుఃఖంతో నిండిపోయినట్టు వివరించాడు. పాపం వలన వచ్చే ఆనందం తృప్తిని ఇవ్వదు. ఆనందం వెంట పరుగులు పెడుతూ గడిపిన జీవితం దుఃఖంతో అంతమవుతుంది.

### ★ పేరుప్రఖ్యాతులలోనా?

ఎంతో గొప్ప కీర్తిని సంపాదించుకున్న ఒక ప్రఖ్యాత రాజకీయ వేత్త ఇలా రాశాడు, "యవ్వనం ఒక పొరపాటు, నడివయసు సంఘర్షణ, వృద్ధాప్యం విషాదం." మోసపుచ్చిన కీర్తి అనే నీటి బుడగ పగిలింది. తన జీవితాన్ని పొరపాటు, సంఘర్షణ, విషాదం అంటూ వర్ణించిన వ్యక్తికి ఆనందం ఎక్కడుంది?

### ★ అపనమ్మకంలోనా?

ప్రఖ్యాత తత్త్వవేత్త వోల్టెయిర్ క్రైస్తవ్యానికి వ్యతిరేకంగా ఎన్నో విమర్శలు చేశాడు. తన జీవిత చరమాంకంలో ఇలా రాశాడు, "నేనసలు పుట్టకున్నట్టయితే బాగుండేది." అపనమ్మకం అనేది ఆనందాన్ని కలిగించదని అతడు కనుగొన్నాడు. అది మన నుండి సమస్తాన్నీ తీసేసుకుంటుంది. ప్రతిగా ఏమీ ఇవ్వదు. దేవుని ప్రేమకూ, రక్షించే క్రీస్తు రక్తానికీ, నిబ్బరమిచ్చే దేవుని వాక్యానికీ బదులుగా అపనమ్మకస్తుడికి మిగిలేదేమిటంటే సందిగ్ధమైన కొన్ని సిద్ధాంతాలు, ఆశాభావం లేని మరణశయ్య, భయానకమైన దైవతీర్పు.

### ★ ఆనందం ఎక్కడుంది?

మనిషి ఆనందానికై చేసే వ్యర్థమైన అన్వేషణ గురించి ప్రపంచ మంతటిలోకీ జ్ఞాని అయిన సొలొమోను చెప్పినదానితో వీరంతా ఏకీభవిస్తున్నారు. "అంతయు వ్యర్థముగాను ఒకడు గాలికై ప్రయాసపడినట్టుగాను కనబడెను గనుక బ్రతుకుట నాకసహ్య మాయెను" (ప్రసంగి 2:17).

అలాగైతే ఆనందం ఎక్కడ దొరుకుతుంది? క్రీస్తులో మాత్రమే. బైబిలు చెబుతోంది, "దేవుడు విశ్వాసము ద్వారా సమస్తానందముతోను సమాధానముతోను మిమ్మును నింపును గాక" (రోమా 15:13).

నీవు పాపం చేశావు. నీకు క్షమాపణ అవసరం. నీ పాపాలు కడగబడేదాకా నీకు సంతోషం లేదు. క్రీస్తు చిందించిన రక్తం ద్వారానే శుద్ధి జరుగుతుంది (1యోహాను 1:7).

## ★ నీవు దానిని పొందవచ్చు

నీ భవిషత్తు అంధకారంగా, అనిశ్చితంగా ఉన్నంతకాలం నీవు ఆనందంగా ఉండలేవు. రానున్న దినాలు కాంతిమయంగా చేసుకొనే ఒకే మార్గం క్రీస్తును వ్యక్తిగత రక్షకునిగా స్వీకరించడమే. ఆయన తన గురించి ఇలా చెప్పుకున్నాడు, "నేను లోకమునకు వెలుగును, నన్ను వెంబడించువాడు చీకటిలో నడువక జీవపు వెలుగు గలిగియుండును" (యోహాను 8:12).

బ్రతుకు బాధలు నిన్ను కృంగదీస్తుంటే, నీ ఆత్మను నలిపివేస్తుంటే నీవు ఆనందంగా ఉండలేవు. అనుదినం నిజమైన ఆనందం యేసుక్రీస్తే ఇవ్వగలడు.

నీ రక్షకునిగా యేసుపై నమ్మకముంచితే నీవు "చెప్పన శక్యమును మహిమాయుక్తమునైన సంతోషము" అనుభవిస్తావని బైబిలు చెబుతున్నది (1పేతురు 1:8). నిజమైన ఆనందం ఎక్కడ దొరుకుతుంది? యేసులోనే. నేడే ఆయన చెంతకురా.

క్రైస్తవ సత్య గ్రంథశాల
ప్యాడిసన్‌పేట, తెనాలి-522 201
Christian Truth Book Room, Paddisonpet, Tenali-522 201